**Publication: Eenadu** **Date: Wednesday, 13th January, 2016**

**Edition: Bangalore**

# ఇండియాఫస్ట్ లైఫ్ నుంచి పదవీ విరమణ పథకం

## ౯ శాతం ప్రతిఫలం హామీ

దిల్లీ: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆంధ్రాబ్యాంకులతో పాటు బ్రిటన్‌కు చెందిన లీగల్ అండ్ జనరల్ సంయుక్తంగా నెలకొల్పిన ప్రైవేటురంగ ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా పింఛను రంగంలోకి ప్రవేశించింది. 9% ప్రతిఫలం హామీతో పదవీ విరమణ పథకాన్ని ప్రారంభించింది. పదవీ విరమణ అనంతరం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రణాళిక రూపొందించుకునే వారికి ఈక్విటీలతో సంబంధం లేని ఈ పథకం సరిపోతుందని ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్‌ఎం విశాఖ తెలిపారు. దీర్ఘకాల ఆర్థిక ప్రణాళికకు ఇది సురక్షిత పథకమని, 9% కచ్చిత ప్రతిఫలం అందిస్తామని వివరించారు. ఒకే ప్రీమియంతో పాటు 15-35 ఏళ్ల కాలావధికి 5-10 ఏళ్ల పాటు ప్రీమియం చెల్లించే వీలుందన్నారు. 40-80 ఏళ్ల మధ్య ప్రీమియం చెల్లించేవారు, పన్ను మినహాయింపు పొందవచ్చని వెల్లడించారు.